ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 29.05.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్‌సభ ఎన్నికల ఏడవ ది, చివరి దశ ప్రచారా నికి ఇంకా రెండు రోజులు మాత్రమే సమయం ఉండడంతో అన్ని పార్టీల నాయకులు ప్రచారంలో ముమ్మరంగా పాల్గొంటున్నారు.
2. దేశంలో కాంగ్రెస్ పార్టీకి కౌంట్ డౌన్ ప్రారంభమైం దని, పదేళ్ల తర్వాత ఆ పార్టీ దేశంలో అంతరించిపోతుందని - బీజేపీ సీనియర్ నాయకుడు, కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.
3. ఇండి కూటమి - అవినీతి కూటమి అని, ఈ కూటమిలోని నాయకులు, పార్టీలు అనేక కుంభకోణాల్లో భాగస్వాములని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఆరోపించారు.
4. పాకిస్థాన్ లోని బలూచిస్తాన్ ప్రావిన్స్ లో వేగంగా వెళ్తున్న ప్రయాణీకుల బస్సు అదుపుతప్పి లోయలో పడిపోవడంతో 28 మంది మరణించ గా, మరో 20 మంది గాయపడ్డారు.

**CAMPAIGNING**

లోక్‌సభ ఎన్నికల ఏడవ , చివరి దశ ప్రచారా నికి ఇంకా రెండు రోజులు మాత్రమే సమయం ఉండడంతో అన్ని పార్టీల నాయకులు ప్రచారంలో ముమ్మరంగా పాల్గొంటున్నారు. ఈ విడతలో, ఏడు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతం చండీగఢ్‌లో 57 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో జూన్ 1న పోలింగ్ జరగనుంది. ఈ దశలో మొత్తం 904 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.

ప్రధానమంత్రి, బీజేపీ సీనియర్ నేత నరేంద్ర మోదీ ఈరోజు పశ్చిమ బెంగాల్ , ఒడిశాలో ర్యాలీలను ఉద్దేశించి ప్రసంగించారు. పశ్చిమ బెంగాల్‌లోని మధురాపూర్‌లో జరిగిన ర్యాలీలో ప్రధానమంత్రి ప్రసంగించారు. ఈరోజు ప్రతి ఒక్కరూ భారతదేశాన్ని గౌరవంగా చూస్తున్నారని , కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు ఓటు వేయడం వల్ల ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. అనంతరం ఒడిశాలోని మయూర్‌భంజ్, కేంద్రపద, బాలాసోర్‌లో జరిగిన ర్యాలీల్లో ఆయన ప్రసంగించారు. బీహార్‌లోని బిక్రమ్‌గంజ్, ఔరంగాబాద్, బక్సర్‌లలో బిజెపి సీనియర్ నాయకుడు రాజ్‌నాథ్ సింగ్ బహిరంగ సభలు నిర్వహించారు. లోక్ జనశక్తి పార్టీ రాంవిలాస్ అధినేత, చిరాగ్ పాశ్వాన్ ససారం పార్లమెంటరీ నియోజకవర్గంలోని చెనారిలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. రాష్ట్రంలోని ఎనిమిది పార్లమెంట్ నియోజకవర్గాలకు జూన్ 1న చివరి దశలో పోలింగ్ జరగనుంది. ఉత్తరప్రదేశ్‌లో, బిజెపి సీనియర్ నాయకుడు అమిత్ షా నాలుగు ర్యాలీలు , రోడ్‌షో లో పాల్గొంటారు. మహారాజ్‌గంజ్‌లో జరిగిన తొలి ర్యాలీలో ఆయన ప్రసంగిస్తూ ... కేవలం ఐదు దశల ఎన్నికల్లో బీజేపీకి 300కు పైగా సీట్లు వస్తాయని, ఆరో, ఏడో దశలో తమ పార్టీకి 400కు పైగా సీట్లు వస్తాయని పేర్కొన్నారు. బలియా , రాబర్‌సట్‌గంజ్‌లలో జరిగిన ర్యాలీలలో కూడా ఆయన ప్రసంగించారు. అనంతరం ఘాజీపూర్‌లో రోడ్‌షో నిర్వహించనున్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఖుషీనగర్‌లో జరిగిన ర్యాలీలో ప్రసంగిస్తూ.. దేశ సరిహద్దులను కాపాడే సత్తా ఒక్క బీజేపీకి మాత్రమే ఉందన్నారు. దేవరియా , గోరఖ్‌పూర్ జిల్లాల్లోనూ ఆయన ప్రచారం చేయనున్నారు. మరోవైపు రాబర్ట్‌స్‌గంజ్‌లో జరిగిన ర్యాలీలో సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ప్రసంగించారు. చివరి దశ ఎన్నికల్లో ఉప ఎన్నికలు జరగనున్న దూధి అసెంబ్లీ నియోజకవర్గంలో కూడా ఆయన ప్రచారం చేస్తారు. పంజాబ్‌లోని లూథియానా , పాటియాలాలో ఈరోజు జరిగిన ఎన్నికల ర్యాలీల్లో కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ప్రసంగించారు.

NSD

**BIHAR RAJNATH SINGH RALLY**

దేశంలో  కాంగ్రెస్ పార్టీ కి కౌంట్ డౌన్ ప్రారంభమైం   దని, పదేళ్ల తర్వాత    ఆ పార్టీ దేశంలో అంతరించిపోతుందని - బీజేపీ సీనియర్ నాయకుడు, కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కరాకట్ నియోజకవర్గంలోని బిక్రమ్‌గంజ్‌లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ రాజ్ నాథ్ సింగ్ ... కాంగ్రెస్ పార్టీ ఈ దేశాన్ని 52 ఏళ్లకు పైగా పాలించింద  ని, కానీ దేశాన్ని అభివృద్ధి చేయడంలో విఫలమైందని అన్నారు.  ఇప్పటి వరకు ఎన్నికల్లో అనేక పరాజయాల తర్వాత కాంగ్రెస్ కనుమరుగైపోతోందని ,  అది డైనోసార్ల మాదిరిగా అంతరించిపోతుందన్నారు.   ఆర్జేడీ కూడా లాంతరు లాగానే  అంతరించిపోతుందని రాజ్ నాథ్ సింగ్  అన్నారు.  ఈ దేశాన్ని అన్ని రంగాల్లోనూ కొత్త శిఖరాలకు చేర్చింది ప్రధానమంత్రి నరేంద్రమో  దీ అని అన్నారు.  ఎన్‌డిఎ-2 ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల   ను మూడవసారి కూడా అధికారంలోకి వచ్చి విస్తృతంగా కొనసాగిస్తుందని అన్నారు.  70 ఏళ్లు ఆపై బడిన వృద్ధులకు కూడా వారి కులం, మతం, కుటుంబ నేపథ్యంతో సంబంధం లేకుండా ఆయుష్మాన్ భారత్ పథకం ప్రయోజనా  లు పొందుతారని రాజ్ నాథ్ చెప్పారు.

**NSD**
**REV: JHARKHAND NADDA**

ఇండి కూటమి - అవినీతి కూటమి అని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఆరోపించారు. ఈ కూటమిలోని నాయకులు, పార్టీలు అనేక కుంభకోణాల్లో భాగస్వాములని నడ్డా అన్నారు. దుమ్కా లోని సరత్ లో ఎన్నికల సభలో మాట్లాడుతూ నడ్డా.... రాహుల్ గాంధి, సోనియా గాంధి, పి. చిదంబరం, కార్తీ చిదంబరం, అరవింద్ కేజ్రీవాల్, లాలు యాదవ్ లతో పాటు ఇండి కూటమిలోని ప్రముఖ నాయకులు – బెయిల్ మీద బయట ఉన్నారని, మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్, అజాంఖాన్, టిఎంసీ, డిఎంకే నాయకులు ప్రస్తుతం జైలులో ఉన్నారని పేర్కొన్నారు. ఇండి కూటమి లోని సగం మంది నాయకులు జైలులో ఉండగా, మరో సగం మంది నాయకులు బెయిల్ పై ఉన్నారని ఎద్దేవా చేశారు. జార్ఖండ్ మాఫియా గుప్పిట్లో ఉందని, పేద ప్రజలను దోచుకుని వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా చేస్తున్నారని నడ్డా ఆరోపించారు. ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి వేగవంతం చేసేందుకు

బిజెపికి ఓటు వేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ మతం ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వాలని అనుకుంటోందని నడ్డా ఆరోపించారు. బిఆర్ అంబేద్కర్ ప్రజలు నివసిస్తున్న ప్రాంతం, అక్కడి పరిస్థితులను బట్టి రిజర్వేషన్లు ఇవ్వాలని సూచించారే తప్ప మతం ఆధారంగా కాదని – నడ్డా చెప్పారు. లోక్ సభ చివరిది, ఏడవ విడత ఎన్నికల్లో ఝార్ఖండ్ లోని దుమ్కా రాజ్ మహల్, గోడ్డా లోని మూడు స్థానాలకు జూన్ ఒకటిన పోలింగ్ జరుగుతుంది.

**NSD**

**MOU EMIGRATE**

విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ , ఎలక్ట్రానిక్స్ - ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ , కామన్ సర్వీసెస్ సెంటర్స్ ఇ-గవర్నెన్స్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ దేశంలో CSC ద్వారా మైగ్రేట్ సేవలను అందించడానికి సంబంధించి ఒక అవగాహన ఒప్పందంపై సంతకా లు చేశాయి. E-Migrate ప్రాజెక్ట్ లో ప్రధానంగా ఎమిగ్రేషన్ చెక్ అవసరమైన దేశాలకు వెళ్లే కార్మికులకు సహాయం చేయడమే ఈ అవగాహన ఒప్పందం ముఖ్య ఉద్దేశ్యం. ఎమిగ్రేషన్ ప్రక్రియను ఆన్‌లైన్‌లో ఇబ్బందులు లేకుండా చేయడం ద్వారా , వలస కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి , సురక్షితమైన , చట్టబద్ధమైన వలసలను ప్రోత్సహించే లక్ష్యంతో విదేశీ యజమానులు , రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెంట్లు , బీమా కంపెనీలను ఒకే వేదికపైకి తీసుకురావడానికి ఈ ప్రాజెక్ట్ రూపొందించబడిందని ఎలక్ట్రానిక్స్ , ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**PAKISTAN ACCIDENT**

పాకిస్థాన్ లోని బలూచిస్తాన్ ప్రావిన్స్ లో వేగంగా వెళ్తున్న ప్రయాణీకుల బస్సు అదుపుతప్పి లోయలో పడిపోవడంతో 28 మంది మరణించ గా, మరో 20 మంది గాయపడ్డారు. గ్వాదర్ నుండి క్వెట్టాకు వెళ్తున్న బస్సు టైర్‌లలో ఒకటి పగిలిపోవడంతో ఈ దుర్ఘటన సంభవించింది.

గాయపడిన వారిని  బసిమా  ప్రభుత్వ  ఆసుపత్రికి తరలించారు. ఈ  దుర్ఘటనపై  పాకిస్థాన్ ప్రధానమంత్రి షాబాజ్ షరీఫ్, బలూచిస్థాన్ ముఖ్యమంత్రి - మీర్ సర్ఫరాజ్ బుగ్తీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

**NSD**

**REV. FICCI- COLD CHAIN SUMMIT**

భారత వాణిజ్య పరిశ్రమల సమాఖ్య  FICCI ఈరోజు న్యూఢిల్లీలో కోల్డ్ చైన్, లాజిస్టిక్స్ సదస్సు నిర్వహించింది. దేశం  లో పాడైపోయే వస్తువుల పరిశ్రమ కోసం సమీకృత  ,  స్థిరమైన, సమర్థవంతమైన కోల్డ్ చైన్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయడంలో సహకారం  , ఆవిష్కరణలను ప్రోత్సహించడం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం. వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ  సంయుక్త కార్యదర్శి డాక్టర్ సురేంద్ర అహిర్వార్ సదస్సులో మాట్లాడుతూ... కోల్డ్ చైన్, లాజిస్టిక్స్ రంగంపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు.  ఔషధాలు, ఆహారం, చమురు, పూలతో  సహా  వివిధ రంగాలకు చెందిన  లాజిస్టిక్స్  నిర్వహణను  పునర్నిర్వచించడానికి కూడా  ఈ  చర్చ సహాయపడుతుందని అన్నారు. దేశం నలుమూలల నుండి  250 మందికి పైగా వివిధ పరిశ్రమల రంగాల ప్రతినిధులు సదస్సులో పాల్గొన్నారు.

**NSD**

**CAMPAIGNING**

Campaigning for seventh and final phase of Lok Sabha elections has hit a pinnacle as only less than two days are left for canvassing. In this phase, voting will be held on Saturday in 57 Parliamentary Constituencies spread over seven states and the Union Territory of Chandigarh. A total of 904 candidates are in the fray in this phase. Prime Minister and senior BJP leader Narendra Modi today addressed rallies in West Bengal and Odisha. In West Bengal, the Prime Minister addressed a rally in Mathurapur. He said, everyone looks at India with respect today and this has been made possible because people voted to power a BJP led NDA government at the

Centre. He later addressed rallies in Mayurbhanj, Kendrapada and Balasore in Odisha. In Bihar, Senior BJP leader, Rajnath Singh held public meetings in Bikramganj, Aurangabad and Buxar. Lok Janshakti Party Ramvilas Chief, Chirag Paswan addressed a public meeting in Chenari in Sasaram parliamentary constituency. Eight parliamentary constituencies of the state will go to polls in the last phase on 1st of next month.

In Uttar Pradesh, Senior BJP leader Amit Shah had a hectic election schedule including four rallies and a road show. He addressed the first rally in MaharajganjWhere he claimed that BJP will get more than 300 seats in just five phase of elections and sixth and seventh phase will give the party more than 400 seats. He also addressed rallies in Balia and Roberstganj. Later, he will hold a road show in Ghazipur. Uttar Pradesh Chief Minister, Yogi Adityanath addressed a rally in Kushinagar and said that only BJP is capable in safeguarding the borders of the country. He will campaign in Deoriya and Gorakhpur districts also.

On the other hand Samajwadi Party Chief Akhilesh Yadav addressed a rally in Robertsganj. He is also campaigning in Dudhi Assembly Constituency where by polls will be held in the final phase of elections. Senior Congress leader Rahul Gandhi addressed election rallies in Ludhiana and Patiala in Punjab today.

**PKM::DIVYA SSP-I 29.05.2024**

**REV: JHARKHAND NADDA**

BJP President J P Nadda charged that the 'INDI Alliance' is nothing but an alliance of corrupt leaders as all its leaders and allied parties are corrupt and involved in various scams. Addressing election meeting at Sarath in Dumka Shri Nadda said that several prominent INDI Alliance leaders, including Rahul Gandhi, Sonia Gandhi, P. Chidambaram, Karti Chidambaram, Arvind Kejriwal and Lalu Yadav are out on bail, while others like Manish Sisodia, Satyendra Jain, Azam Khan, TMC and DMK leaders are currently in jail. Half of the INDI leaders are in jail, while the other half are out on bail.

Mr. Nadda said Jharkhand is in grip of mafia and money of poor people is looted and they are deprived from government welfare schemes. He exhorted people to vote **BJP** to speed up ongoing development work.

Mr. Nadda charged that the Congress wants to give reservation on the basis of religion. BJP President said BR Ambedkar had advocated

reservation on the basis of geographical and social conditions of a place and not on religious lines.

The Lok Sabha elections for three seats in Dumka Rajmahal and Godda in Jharkhand are scheduled to take place on 1st June in the seventh and final phase.

**K K Lal/ Ranchi/MAIL/1602 HRS.**

**PKM::DIVYA SSP-I 29.05.2024**

**BIHAR RAJNATH SINGH RALLY**

Senior BJP leader and Union Minister, Rajnath Singh today said after 10 years Congress party will be extinct from India as its countdown has begun. Addressing a public meeting in Bikramganj in Karakat parliamentary segment Mr. Singh said Congress ruled this country on its own for more than 52 years but failed to develop India. He said after several defeats in previous elections the Congress is disappearing and it will go extinct like dinosaurs. The senior BJP leader said RJD will also go to oblivion like its symbol of lantern. Mr. Singh said it is Prime Minister Narendra Modi who has reached this country to new heights in all fronts. He said the facet of welfare initiatives taken in NDA-2 government will be broadened in NDA-3 like all elderly people of 70 years and above will get the benefit of Ayushman Bharat scheme irrespective of their class, creed and family background.

**DHARMENDRA/PATNA/MAIL/1558 HRS.**

**PKM SSP- I 29.05.2024**

**MOU EMIGRATE**

External Affairs Ministry, Ministry of Electronics and Information Technology and Common Services Centers eGovernance Services India Limited have signed a Memorandum of Understanding today to provide the eMigrate services through CSC in the country. eMigrate project aims to assist mainly the blue-collar workers going to Emigration Check Required countries. The Electronics and Information Technology Ministry said that the project was conceptualized to address issues faced by the migrant workers by making emigration process online seamless and also to bring foreign employers and registered recruitment agents and insurance companies on one common platform aimed at promoting safe and legal migration.

<><>ARPITA/1728 HRS

**PKM SSP-I 29.05.2024**

**REV. FICCI- COLD CHAIN SUMMIT**

Federation of Indian Chambers of Commerce and Industry (FICCI) today organised the Cold Chain and Logistics Summit in New Delhi. The summit aim is to foster collaboration and innovation in developing an integrated, sustainable, and efficient cold chain ecosystem for India's perishable goods industry. Addressing the Summit, Dr Surendra Ahirwar, Joint Secretary of DPIIT, Ministry of Commerce and Industry said, the discussion on Cold Chain and Logistics sector is need of hour. He added, the discussion will also help to redefine logistics mechanisms of the wider sector including Pharma, Food, Oil and Flowers. Over 250 delegates of different industry sectors from all over the country participated in the summit.

**<><>RAHISUDDIEN/1800**

**PKM SSP- II 29.05.2024**

**PAKISTAN ACCIDENT**

At least 28 people were killed and 20 others injured today in Pakistan after a speeding passenger bus veered off the road and fell into a ravine in the remote Balochistan province. The incident occurred as one of the tyres of the bus en route to Quetta from Gwadar, burst after which it fell into the ravine. The injured were rushed to Basima Civil Hospital. Prime Minister of Pakistan Shehbaz Sharif and Balochistan Chief Minister Mir Sarfraz Bugti expressed deep grief and sorrow over the tragic incident.

**ANKIT/IANS/1737HRS**